# తల్లిదండ్రులకు స్పెషల్ ఎడ్యుకేషన్ ఓవర్‌వ్యూ

TEA
Texas Education Agency

## స్పెషల్ ఎడ్యుకేషన్ అంటే ఏమిటి?

ఒక పిల్లవాడు స్పెషల్ ఎడ్యుకేషన్‌ను పొందాడంటే, ఆ ప్రభుత్వ పాఠశాల ఆ విద్యార్థి అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక సేవలు, బోధనను అందిస్తుందని అర్థం. వికలాంగుల విద్యా చట్టం (IDEA) అనే ఫెదరల్ చట్టం వల్ల స్పెషల్ ఎడ్యుకేషన్ అందుబాటులో ఉంది, ఇది వికలాంగ విద్యార్థుల, వారి తల్లిదండ్రులకు ఈ పర్సనలైజ్ చేసిన అభ్యాస అవకాశాలను పొందడానికి ప్రత్యేక చట్టపరమైన హక్కులను అందిస్తుంది.

**స్పెషల్ ఎడ్యుకేషన్ అనేది ఒక సర్వీస్, అది ఓ ప్రాంతం కాదు.**



## స్పెషల్ ఎడ్యుకేషన్ మీ పిల్లవాడికి ఎలా సహాయపడుతుంది?

- మీ బిడ్డ స్పెషల్ ఎడ్యుకేషన్‌కు అర్హులైతే, మీ బిడ్డ ప్రత్యేక అవసరాలను తీర్చడానికి ప్రత్యేకంగా రూపొందించిన సర్వీస్‌లు, సపోర్ట్‌ను పొందే అవకాశం మీ బిడ్డకు ఉంటుంది.
- స్పెషల్ ఎడ్యుకేషన్ సర్వీస్‌లు మీకు ఎటువంటి ఖర్చు లేకుండా పర్సలైజ్ చేసిన ప్రోగ్రామింగ్‌ను అందిస్తాయి, అందులో ఆక్యుపేషనల్ థెరపిస్టులు, ఫిజికల్ థెరపిస్టులు, స్పీచ్-లాంగ్వేజ్ పాథాలజిస్టులు మరియు డైస్లెక్సియా బోధనా ప్రొవైడర్లు వంటి స్పెషల్ ఎడ్యకేషన్ ఉపాధ్యాయులు, సర్వీస్ ప్రొవైడర్లు ఉండవచ్చు.

## స్పెషల్ ఎడ్యుకేషన్ ప్రాసెస్:

తల్లిదండ్రులకు ఎప్పుడైనా స్పెషల్ ఎడ్యుకేషన్ పరిశీలనకు అభ్యర్థించే హక్కు ఉంది. స్పెషల్ ఎడ్యుకేషన్ సర్వీస్‌లు అవసరమయ్యే స్థాయిలో వైకల్యం ఉందనే అనుమానం వచ్చినప్పుడు పాఠశాలలు విద్యార్థిని పరిశీలన కోసం రెఫర్ చేయాల్సి ఉంటుంది. **స్పెషల్ ఎడ్యుకేషన్ ప్రక్రియలో** దశలను అర్థం చేసుకోవడం ముఖ్యం.

### స్పెషల్ ఎడ్యుకేషన్‌ను ప్రారంభించడానికి దశలు:

1. రెఫరల్
2. నిశిత పరిశీలనకు అనుమతి
3. నిశిత పరిశీలన
4. అర్హత నిర్ధారణ (ARD)
5. IEP అభివృద్ధి అవ్వడం

### స్పెషల్ ఎడ్యుకేషన్ సర్వీస్‌లను స్వీకరించడం:

→ IEPని అమలు చేయడం

### తల్లిదండ్రులుగా మీకున్న హక్కుల గురించి మరింత సమాచారం కింద చూడవచ్చు:

SPEDTEX
Special Education Information Center

spedtex.org
1-855-773-3839

**తలిదండ్రులకు స్పెషల్ ఎడ్యుకేషన్ సహాయం**

**ARD ప్రక్రియ గురించి తల్లిదండ్రులకు గైడ్**
bit.ly/ParentsNPS

**విధానపరమైన భద్రతా చర్యల నోటీసు**
bit.ly/ParentsNPS

1973 పునరావాస చట్టంలోని సెక్షన్ 504 వంటి వికలాంగ విద్యార్థులకు కొన్ని రక్షణలను అందించే ఇతర ఫెదరల్ చట్టాలు ఉన్నప్పటికీ, IDEA ఆ చట్టం కింద మాత్రమే నిర్దిష్ట హక్కులను కలిగి ఉంది. ఈ డాక్యుమెంట్ ఆ హక్కులను సంగ్రహంగా వివరిస్తుంది.

# తల్లిదండ్రులకు స్పెషల్ ఎడ్యుకేషన్ ఓవర్‌వ్యూ

TEA
Texas Education Agency

## 1 రెఫరల్ స్పెషల్ ఎడ్యుకేషన్ పరిశీలనకు వచ్చింది.



**రెఫరెల్ అనేది:**

- మీ బిడ్డకు వైకల్యం ఉండి ఉండవచ్చని, మీ బిడ్డ విజయవంతం కావడానికి స్పెషల్ ఎడ్యుకేషన్ సర్వీస్‌లు అవసరమని ప్రభుత్వ పాఠశాల భావించినప్పుడు చట్టం ప్రకారం అవసరం.
- తల్లిదండ్రులు అభ్యర్థించినప్పుడు స్పెషల్ ఎడ్యుకేషన్ పరిశీలన కోసం *అభ్యర్థన* అని పిలుస్తారు. సరైన సిబ్బంది సభ్యునికి లిఖితపూర్వకంగా అభ్యర్థన చేయాలి. పాఠశాల పరిశీలనతో ముందుకు సాగుతుందా లేదా అనే దానిపై సమాచారమిస్తూ ప్రతిస్పందిస్తుంది.

పాఠశాల 15 పాఠశాల రోజులలోపు లిఖితపూర్వకంగా స్పందించాలి.

## 2 పాఠశాల మీ బిడ్డను పరిశీలన చేయడానికి మీరు సమ్మతి ఇస్తారా లేదా అని అడుగుతారు.



**నిశిత పరిశీలనకు అనుమతి అంటే:**

- నిర్దిష్ట రంగాలలో మీ బిడ్డను నిశితంగా పరిశీలించడానికి, ఇంకా అంచనా వేయడానికి ప్రత్యేకంగా శిక్షణ పొందిన సిబ్బందికి మీరు అనుమతిని ఇవ్వడానికి ఎంచుకునే అనుమతి.
- పాఠశాల మీ బిడ్డ పరిశీలనను ఎప్పటిలోపు పూర్తి చేయాలో ఆ కాలక్రమాన్ని మొదలు పెట్టడానికి పాఠశాల ఉపయోగిస్తుంది.

కొన్ని మినహాయింపులతో, పరిశీలనను 45 పాఠశాల రోజులలోపు పూర్తి చేయాలి.

## 3 పరిశీలనను శిక్షణ పొందిన నిపుణుల బృందం చేస్తుంది.



**నిశిత పరిశీలన అంటే:**

- *పూర్తి వ్యక్తిగత, ప్రారంభ మూల్యాంకనం* (FIIE) అని పిలుస్తారు, ఇందులో మీ పిల్లల బలాల గురించిన విద్యా సిఫార్సులు, సమాచార రాతపూర్వక నివేదిక ఉంటుంది, ఆసక్తులు, సవాళ్ల అనుమానిత వైకల్యంలో శిక్షణ పొందిన నిపుణులు తప్పనిసరిగా పాల్గొనాలి, ఉదా., డైస్లెక్సియా ఉందనే అనుమానం ఉంటే లైసెన్స్ పొందిన డైస్లెక్సియా థెరపిస్ట్ లాంటి వ్యక్తి ఉండాలి.
- మీకు ఖర్చు లేకుండానే దీన్ని చేస్తారు. మీరు పాఠశాల మూల్యాంకనంతో ఏకీభవించకపోతే, మీరు *స్వతంత్ర విద్యా మూల్యాంకనం* (IEE) కోసం అడగవచ్చు. ఇది పాఠశాలలో పని చేయని వ్యక్తితో నిర్వహించబడుతుంది.

## 4 మీ బిడ్డ స్పెషల్ ఎడ్యుకేషన్ సర్వీస్‌లకు అర్హులో కాదో నిర్ధారించడానికి అడ్మిషన్, రివ్యూ, డిస్మిస్లేషన్ (ARD) కమిటీ సమావేశమవుతుంది.

**ARD కమిటీ అంటే ఏమిటి:**

- మీరు, ఉపాధ్యాయులు, పాఠశాల నిర్వాహకులు, మీ పిల్లల గురించి ప్రత్యేక నైపుణ్యం ఉన్నవారు, అనుమానిత వైకల్యం గురించి ప్రత్యేక శిక్షణ పొందిన నిపుణులతో సహా ఒక బృందం.
- ఈ సమావేశంలో, మీ పిల్లల మూల్యాంకన నివేదికను చర్చించడం, మీ పిల్లల బలాలు, అవసరాలను గుర్తించడం, అలానే తరువాత మీ బిడ్డకు వైకల్యం ఉందా లేదా, ఇంకా స్పెషల్ ఎడ్యుకేషన్ సర్వీస్ అవసరమా కాదా అని నిర్ణయించడం.



మూల్యాంకనం పూర్తయిన తర్వాత, అర్హతను నిర్ణయించడానికి, IEPని అభివృద్ధి చేయడానికి ARD కమిటీకి సాధారణంగా 30 క్యాలెండర్ రోజులు ఉంటాయి.

స్కూలు సాధ్యమైనంత త్వరగా, అయితే ARD కమిటీ మీటింగ్‌కు ముందు ఐదు స్కూలు దినాల్లోపు మూల్యాంకనం రిపోర్ట్‌ను అందిస్తుంది.

## 5 మీ బిడ్డ స్పెషల్ ఎడ్యుకేషన్ సర్వీస్‌లకు అర్హులైతే, ARD కమిటీ ఒక వ్యక్తిగత విద్యా కార్యక్రమం (IEP)ను కూడా అభివృద్ధి చేస్తుంది.



**ఒక IEP అంటే:**

- మీ బిడ్డ వైకల్యాన్ని గుర్తించే, మీ బిడ్డ ప్రస్తుత బలాలు, అవసరాలను చూపించే, పని చేయాల్సిన లక్ష్యాలను గుర్తించే, ఇంకా మీ బిడ్డ విజయవంతం కావడానికి అవసరమైన స్పెషల్ ఎడ్యుకేషన్, ఇంకా సంబంధిత సర్వీస్‌లను చూపించే సమాచార సేకరణ.
- అభివృద్ధి ప్రక్రియ పూర్తయిన తర్వాత పాఠశాల తప్పనిసరిగా అనుసరించాల్సిన డాక్యుమెంట్, అలాగే మీ బిడ్డ సర్వీస్‌లను పొందడానికి మీరు సమ్మతిస్తారు. సర్వీస్‌లు వీలైనంత త్వరగా ప్రారంభమవుతాయి.

**IEP అభివృద్ధిలో పాల్గొనడానికి, మీ బిడ్డ స్పెషల్ ఎడ్యుకేషన్ సర్వీస్‌లను పొందడానికి అంగీకారం తెలపడానికి లేదా నిరాకరించడానికి మీకు హక్కు ఉంది.**

## → ముందుకు కొనసాగడం: స్పెషల్ ఎడ్యుకేషన్ సర్వీస్‌లను స్వీకరించడం



ఒకసారి IEP అభివృద్ధి చేసిన తర్వాత, దానిని అమలు చేయడం పాఠశాల బాధ్యత. IEPలో వివరించిన సర్వీస్‌లు, వసతి, సహాయాలను పాఠశాలలు అందించాలి, పాఠశాల సిబ్బంది IEPలోని లక్ష్యాల వైపు మీ పిల్లల పురోగతిని పర్యవేక్షిస్తారు.

- ప్రతి గ్రేడింగ్ వ్యవధిలో కనీసం ఒక్కసారైనా మీ పిల్లల IEP లక్ష్యాలపై మీకు పురోగతి నివేదికలు ఇస్తాయి.
- ARD కమిటీ కనీసం సంవత్సరానికి ఒకసారైనా సమావేశమై మీ పిల్లల IEPని సమీక్షిస్తుంది.
- ARD కమిటీ సభ్యుడిగా, కనీసం ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి అప్‌డేట్ చేసిన మూల్యాంకనం అవసరాన్ని మీరు చర్చిస్తారు.
- మీరు ఎప్పుడైనా ARD కమిటీ సమావేశాన్ని కోరవచ్చు.
- మీరు స్పెషల్ ఎడ్యుకేషన్ సర్వీస్‌లకు మీ సమ్మతిని ఉపసంహరించుకోవచ్చు. మరో మాటలో చెప్పాలంటే, మీ పిల్లల స్పెషల్ ఎడ్యుకేషన్ సర్వీస్‌లను అందించడం నిలిపివేయాలని మీరు కోరుకుంటున్నారని మీరు పాఠశాలకు లిఖితపూర్వకంగా తెలియజేయవచ్చు.
- పాఠశాల క్రమశిక్షణ కోసం ప్రత్యేక నియమాలు అమలులో ఉన్నాయి. మీ బిడ్డ వైకల్యం ఆ దుష్ప్రవర్తనకు కారణమని తేలితే, ARD కమిటీ కొన్ని సందర్భాల్లో, క్రమశిక్షణా పర్యవసానాన్ని మార్చవచ్చు.

### అభిప్రాయభేదం సంభవిస్తే:

ప్రతి ARD కమిటీ సమావేశంలో, మీరు చురుకైన పాల్గొనేవ్యక్తిగా ఉంటారు, మీ పిల్లల ప్రత్యేక అవసరాలను పాఠశాల సిబ్బందితో చర్చిస్తారు, ముందుకు సాగడానికి ఉత్తమ మార్గంపై ఏకాభిప్రాయానికి వస్తారు. కానీ అప్పుడప్పుడు, మీరు పాఠశాల నిర్ణయాలతో విభేదించవచ్చు. సమాఖ్య చట్టం IDEA ప్రకారం, మీకు ఈ అధికారిక హక్కులు ఉన్నాయి స్పెషల్ *ఎడ్యుకేషన్ ప్రారంభించడానికి దశలు* , స్పెషల్ *ఎడ్యుకేషన్ సర్వీస్‌లు పొందుతున్నప్పుడు*, పాఠశాల తీసుకున్న స్పెషల్ ఎడ్యుకేషన్ నిర్ణయాలతో విభేదించడం. వివాద పరిష్కార ఎంపికలలో రాష్ట్ర ఫిర్యాదులను దాఖలు చేయడం, మధ్యవర్తిత్వాన్ని అభ్యర్థించడం, తగిన ప్రక్రియ విచారణను అభ్యర్థించడం ఉన్నాయి. IEP లపై ARD కమిటీలు ఏకాభిప్రాయం సాధించడంలో సహాయపడటానికి రాష్ట్ర ఫెసిలిటేటర్లు కూడా అందుబాటులో ఉన్నారు.

## IEPలో ఏముంది?:

**మీ బిడ్డకు సంబంధించిన కొన్ని అంశాలపై IEP తప్పనిసరిగా దృష్టి పెట్టాలి, వాటిలో:**



**PLAAFP**

» *ప్రస్తుత విద్యా సాధన, క్రియాత్మక పనితీరు స్థాయిలు* (**PLAAFP**): ARD కమిటీ మూల్యాంకన నివేదిక, ఇతర డేటా ఆధారంగా మీ పిల్లల నైపుణ్యాలు, సామర్థ్యాలు, సవాళ్లను రాస్తుంది.

**లక్ష్యాలు**

» కొలవగల వార్షిక **లక్ష్యాలు**: మీ బిడ్డకు సంబంధించిన నిర్దిష్ట అవసరాలపై దృష్టి పెట్టడానికి, ఇంకా మీ బిడ్డ ఎప్పుడు పురోగతి సాధిస్తారని అంచనా వేయడాన్ని వివరించడానికి లక్ష్యాలు వృద్ధి చేయబడతాయి.

- ఉదాహరణకు, మీ బిడ్డకు డిస్లెక్సియా ఉంటే, ఒక లక్ష్యం ఒక నిర్దిష్ట ప్రాంతంలో మెరుగుదలపై దృష్టి పెట్టవచ్చు ఒక నిర్దిష్ట సమయంలో పఠన అభివృద్ధి లేదా నిష్ణాతులు కావడం.

**సూచనలు & సర్వీస్‌లు**

» అందించే **ప్రత్యేకంగా రూపొందించిన బోధన, సంబంధిత సర్వీస్‌లు, అనుబంధ సహాయాలు, ఇంకా సర్వీస్‌ల వివరణ** . మీ బిడ్డ నిర్దిష్ట అవసరాలను బట్టి సూచనలు, సర్వీస్‌లు మారుతూ ఉంటాయి. ఉదాహరణకు, మీ బిడ్డకు డిస్లెక్సియా ఉన్నట్లు గుర్తించబడితే:

- ప్రత్యేకంగా రూపొందించిన బోధనలో, [డైస్లెక్సియా హ్యాండ్‌బుక్]; ప్రకారం, డైస్లెక్సియా ఉన్న విద్యార్థులకు సహాయపడుతుందని చూపబడిన ప్రోగ్రామ్‌ను ఉపయోగించి అధిక శిక్షణ పొందిన ప్రొవైడర్ ద్వారా బోధన కోసం క్రమం తప్పకుండా షెడ్యూల్ చేయబడిన సమయం ఉండవచ్చు.
- సంబంధిత సేవలలో మీ బిడ్డ చేతివ్రాతతో ఇబ్బంది పడుతుంటే, ఆక్యుపేషనల్ థెరపిస్ట్ నుండి అతని చక్కటి మోటార్ నైపుణ్యాలను మెరుగుపరచడానికి మద్దతు ఉండవచ్చు; ఇంకా
- అదనపు సహాయాలు, సర్వీస్‌ల్లో మీ పిల్లల ప్రసంగం నుండి టెక్స్ట్‌కు సంబంధించిన అసైన్‌మెంట్‌లను రాయడానికి ఉన్న ఆప్షన్ల అవసరాన్ని నమోదు చేయడం ఉండవచ్చు.

**పరిశీలనలు**

» మీ బిడ్డ రాష్ట్ర, జిల్లావ్యాప్త **పరిశీలనలలో** ఎలా పాల్గొంటారనే దానిపై సమాచారం, అదనపు సమయం వంటివి అవసరమా లేదా అనే దానితో సహా.

**పరివర్తన**

» **పరివర్తన** సేవలు: మీ బిడ్డకు 14 ఏళ్లు వచ్చినప్పుడు, ఉన్నత పాఠశాల తర్వాత మీ బిడ్డ కోసం ప్రణాళికలను, ఆ ప్రణాళికలపై పని చేయడానికి మీ పిల్లల స్పెషల్ ఎడ్యుకేషన్ సర్వీస్‌లు ఎలా సర్దుబాటు చేస్తారో IEP డాక్యుమెంట్ చేయడం ప్రారంభించాలి.

**ప్లేస్‌మెంట్**

» IEP మీ బిడ్డ విద్యా **స్థానాన్ని** గమనిస్తుంది. అతి తక్కువ పరిమిత వాతావరణంలో (LRE) విద్యను అందించాలనే నిబంధన ద్వారా స్థాన నిర్ణయాలు మార్గనిర్దేశం చేయబడతాయి. మీ బిడ్డ ప్రత్యేక అవసరాల ఆధారంగా వీలైనంత వరకు వైకల్యం లేని పిల్లలు ఉన్న తరగతి గదులు, సెట్టింగ్‌లలో మీ బిడ్డను చేర్చడమే LRE లక్ష్యం.

# తల్లిదండ్రులకు స్పెషల్ ఎడ్యుకేషన్ ఓవర్‌వ్యూ

ఈ ఫారమ్ రిఫెరల్ చేసిన తర్వాత తల్లిదండ్రులకు ఇవ్వవలసిన హక్కుల సారాంశం. మీ సంతకం మీరు ఫారమ్‌ను అందుకున్నారని ధృవీకరించడానికి మాత్రమే ఉపయోగపడుతుంది. మీ హక్కుల గురించి మరింత సమాచారం కోసం, విధానపరమైన భద్రతా నోటీసు మరియు ARD ప్రక్రియకు తల్లిదండ్రుల మార్గదర్శిని సమీక్షించండి.

విద్యార్థి పేరు:

విద్యార్థి ID నంబర్:

తల్లిదండ్రుల పేరు:

తల్లిదండ్రుల సంతకం

తేదీ